



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 21, ఆగస్టు, 2025


భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)- భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతనుండి దిగువకు వరద ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో భద్రాచలం గోదావరి వద్ద నీటిమట్టం 43 అడుగులు దాటి ప్రవహిస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.సోమవారం నీటిమట్టం అర్ధరాత్రి 12 గంటల వరకు నిలకడగా ప్రవహించి క్రమంగా తగ్గుముఖం పట్టింది.మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు 36 అడుగులకు చేరి 6,18,466 క్యూసెక్కుల వరద ప్రవాహం సాగగా.. సాయంత్రం 4 గంటలకు నుంచి నీటిమట్టం పెరుగుతూ వచ్చింది.

- మొదటి ప్ర మాద హెచ్చరిక జారీ చేసిన జిల్లా కలెక్టర్
- 46.20 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం

వివరాలు 2 లో..

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం





# భద్రాచలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

ప్రజలు అధికారులకు సహకరించాలి..

అత్యవసర పరిస్థితిలో నెంబరు 100 కు ఫోన్ చేయండి..

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలసి దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్‌ను పరిశీలించారు.బుధవారం భద్రాచలంలో పర్యటించిన కలెక్టర్, గోదావరి బ్రిడ్జి పై నుండి గోదారి ఉధృతంగా ప్రవహిస్తున్న వరదను పరిశీలించారు.

వివరాలు 2 లో..



# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్) : ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ,

2లో

# పేటలో జోరుగా గుడుంబా విక్రయాలు



అశ్వారావుపేట ఆర్.సి. సూర్య(మేజర్ న్యూస్)- గుడుంబా అనే పదం ఒకప్పుడు తరచుగా వినిపించేది.ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడంతో గుడుంబా తయారీ, వ్యాపారం చాలావరకు అరికట్టబడింది. అయితే ఏజెన్సీ ప్రాంతమైన అశ్వారావుపేట మండలంలో మళ్లీ గుడుంబా ఉనికి చాటుకుంటోంది.ముఖ్యంగా నారాయణపురం, మల్లాయిగూడెం, అనంతారం, గాండ్లగూడెం, బచ్చువారిగూడెం గ్రామాల్లో గుడుంబా తయారీ జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

- సారా బెల్లం సిండికేట్ వీరంగం
- ఏజెన్సీ ప్రాంతాల్లో గుడుంబా ఉనికి
- మండల కేంద్రానికి గుడుంబా సప్లై అవుతుందన్న ఆరోపణలు
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

2వ పేజీలో...



## వైరా రిజర్వాయర్‌ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

7లో

- పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు
- మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి
- వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

మొదటి పేజీ తరువాయి

ఇదే క్రమంలో గోదావరి ఉధృతంగా పెరుగుతుండడంతో బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు 43. 10 అడుగులు చేరుకొని మొదటి ప్రమాద హెచ్చరికను దాటి 9,41,74 క్యూసెక్కుల నీటిని దిగు వ ప్రాంతానికి విడుదల చేయగా 10 గంటలకు 43. 60 వరద కొనసాగుతోంది. ఈ క్రమంలో తొమ్మిది లక్షల 60 వేల 541 క్యూ చెక్కుల వరద నీటిని దిగువకు అవుట్ ఫ్లో జరిగింది.11 గంటలకు 43.90 అడుగులకు చేరుకుంది.. 9,71,వేయి 134 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు.12 గంటలకు 44. 30 అడుగులు ప్రవహిస్తుండగా 9 లక్షల 88 వేల 792 క్యూ చెక్కుల వరద నీరు విడుదల కాగా ఒంటిగంటకు 44.50 అడుగులు చేరుకుంది. 9,96,796కి చెక్కులనీరు కాగా 2 గంటలకు 45.10 అడుగులు చేరుకుంది. 10 లక్షల 18 వేల ఎనిమిది వందల ఆరు క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. 3 గంటలకు 45.40 అడుగులకు గాను 4 గంటలకు45.90 అడుగులు కొనసాగగా సాయంత్రం 5 గంటల వరకు 46.20 అడుగులు చేరుకుంది.. ఎగువ ప్రాంతము నుండి పది లక్షల 59 వేల తొమ్మిది వందల యాభై క్యూ చెక్కు ల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జాలారులు చేపల వేటకు, పశువుల కాపరులు, ప్రయాణికులకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. వరద ప్రభావం ఉధృతంగా ప్రవహించి నేటి వరకు 50 అడుగుల వరకు చేరుకునే అవకాశం ఉందని, అధికారులు అంచనాకు వచ్చారు.దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. జిల్లా కలెక్టర్ కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగానే సంబంధిత అధికారులు గోదావరి పరివాహక, ప్రభావిత ప్రాంతాల్లో తమకు కేటాయించిన పరిధిల్లో విధులు క్షేత్రస్థాయిలో నిర్వహణలో నిమగ్నమయ్యారు. పలుచోట్ల ఇప్పటికే ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు. గోదారి వరద ముంపుకు గురికానున్న లో తట్టు ప్రాంతాల గ్రామాల జాబితాను సిద్ధం చేశారు. అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో గజ ఈతగాళ్ళకు, రిస్క్యూ టీంలకు ప్రజలను ఎలా కాపాడాలనే అంశంపై మాక్డ్రిల్ ద్వారా ఇప్పటికే అవగాహన సదస్సు నిర్వహించారు.గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా ఇప్పటికే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. గోదావరి వైపు ఎవరిని వెళ్లకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నారు.గోదావరి వద్ద పరిస్థితులపై జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు.

# భద్రాచలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

మొదటి పేజీ తరువాయి



అక్కడి నుండి బయలుదేరిన కలెక్టర్ కరకట్ట, స్నాన ఘట్టాలు రామాలయం, సప్పిడిగు, పరిసర ప్రాంతాలలో పర్యటించారు. స్లుయిజులు వద్ద మోటార్ల పనితీరును ఇరిగేషన్ ఈఈని అడిగి తెలుసుకున్నారు.గోదారి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.గోదారి వరదల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. గోదావరి వరద పరిస్థితి ని సంబంధిత సిబ్బ్యాని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు మాట్లాడారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్. గోదావరి నది తీరంలో విధులలో ఉన్న ఎన్డీఆర్ఎఫ్, డిడిఆర్ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి





మొదటి పేజీ తరువాయి

పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపి యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటీ సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటిస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జోరుగా గుడుంబా విక్రయాలు

మొదటి పేజీ తరువాయి

ఇక్కడ తయారైన గుడుంబాను ఏజెంట్ల ద్వారా గుట్టుచప్పుడు కాకుండా మండల కేంద్రానికి సరఫరా చేస్తున్నట్టు సమాచారం. నిత్యం వందల లీటర్ల గుడుంబాను ప్యాకెట్లలో నింపి తరలిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు.

**సారా బెల్లం సిండికేట్.... గుడుంబా మాఫియాకు ఆక్సిజన్:**

గుడుంబా తయారీలో ప్రధాన పదార్థంగా సారా బెల్లం వినియోగమవుతుంది. దీని కోసం అశ్వారావుపేటలో కొందరు వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ వ్యాపారం గుడుంబా మాఫియాకు ఆక్సిజన్లా పనిచేస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆరోగ్యం పణంగా:**

గుడుంబా మాఫియా పంజా విసరడంతో ప్రజల ఆరోగ్యం పణంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆర్థిక నష్టం, మరోవైపు ఆరోగ్య సమస్యలు ఈ రెండూ కలిసి సామాన్య కుటుంబాలపై భారంగా పడుతున్నాయని చెబుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం:**

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. గుడుంబా మాఫియాను అదుపులో పెట్టి, సారా బెల్లం అక్రమ విక్రయాలను అరికట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

# 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సార్వత్రిక (ఓపెన్) 10వతరగతి,ఇంటర్మీడియట్ కోర్సులలో ప్రవేశాలు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బుధవారము ప్రారంభించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. బడి మధ్యలో మానివేసిన వారికి , పదవ తరగతి ఫెయిల్ అయి 14 సం॥లు నిండిన వారికి ,పదవ తరగతి చదువుకునే సువర్ణావకాశం కలదన్నారు.15 సంవత్సరాలు నిండి 10వ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉందన్నారు. మహిళలకు, పలువృత్తి, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘ సభ్యులకు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సదవకాశం అన్నారు. సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయి. దరఖాస్తు చేయుటకు ఈనెల 31 చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:ఎం .మోహన్ రావు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి. (9704024681,9908686028) తెలిపారు.



# పీవీ నరసింహారావు కాలనీలో వాకింగ్ ట్రాక్ , సిమ్మింగ్ పూల్ నిర్మించాలి

**ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సత్తుపల్లిలోని పీవీ నరసింహారావు కాలనీలో వాకింగ్ ట్రాక్, సిమ్మింగ్ పూల్ నిర్మించాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు.ఈ మేరకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజుకి బుధవారం ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమోరాండం అందజేసారు.సానుకూలంగా స్పందించిన జిఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారని రజాక్ తెలిపారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలకు హాజరైన ఇల్లందు నేతలు




ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు గాజుల రామారం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో ఈనెల 20 నుండి 22 వరకు జరుగుతున్న సందర్భంగా 20వ తేదీన మహాసభ ఘనంగా ప్రారంభమైంది. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 743 మంది ప్రతినిధులు హాజరైనారు. ఈ మహాసభలకు ఇల్లందు డివిజన్ నుంచి 9మంది పతినిధులుగా హాజరయ్యారు. మహాసభలో తొలుత పతాకావిష్కరణ జరుపుకొని అమరవీరుల కు నివాళు లు అర్పించారు. ఈ మహాసభలో ఇల్లందు డివిజన్ నాయకులు రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు మిరియాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య,పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, మండల కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, గుగులొత్ రాంచందర్, బొల్లి కొమరయ్య, కమటం చంద్ర పాల్గొన్నారు.

## గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి**

**సహాయక చర్యలలో సిపిఎం కార్యకర్తలు పాల్గొనండి**

**సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– గత కొద్ది రోజులుగా ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తీవ్రస్థాయిలో గోదావరి వరద తిరుగుతున్నందున గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి విజ్ఞప్తి చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నదిలోకి వరద తీవ్రత పెరిగిందని, రెండవ ప్రమాద హెచ్చరిదా టి రెండవ ప్రమాద హెచ్చరిక సమీపాన వరద ప్రవహిస్తుందని, కనుక గోదావరి ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్ట్‌ను ప్రజలకు తెలియజేస్తూ, హెచ్చరికలు జారీ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. అధికారులందరూ ముంపు ప్రాంతాలలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలని, పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. గోదావరి కరకట్ట స్లూ ఈజ్ లు వద్ద ఇరిగేషన్ అధికారులు కేంద్రీకరించి పనిచేయాలన్నారు. గోదావరి వరద పెరిగే కొద్ది రహదారులు మూతపడి రాకపోకలు బంద్ అయ్యే అవకాశం ఉన్నందున నిత్యవసర వస్తువులన్నీ అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం కార్యకర్తలు అందరూ ముంపు ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాజీవ్ గాంధీవిగ్రహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– టేకులపల్లి మండల కేంద్రమైన బోడు సెంటర్లో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మాట్లాడారు.భారతదేశానికి సాంకేతిక విప్లవాన్ని పరిచయం చేసి, దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి, భారీ విదేశీ పెట్టుబడులను ఆకర్షించిన మార్గదర్శి, ఆధునిక భారతావని ,నిర్మాణానికి బాటలు వేసిన దివంగత మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్ , ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, ఈది .గణేష్, సర్దార్, మధు రెడ్డి, సంజయ్, రవి, ధర్మ, లక్ష్మయ్య, రామారావు, హనుమంతు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో రాజీవ్‌కు నివాళులు**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – టెక్నాలజీ రంగంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పాల్వంచలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతల కోసం ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీలు బలిదానం అయ్యారన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు మతసామరస్యాన్ని కాపాడాలన్నారు రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులు కావాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు ఎస్‌ఏ జలీల్, వం౦డల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాల్వ భాస్కర్ రావు, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, వాసుమల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, నల్లమల సత్యం, బత్తుల వెంకటేశ్వరరావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, మస్నా శ్రీనివాస్, కటుకూరు శేఖర్, భూక్య గిరిప్రసాద్, జగన్నాథం అజిత్,చింతలచెరువు రమేష్, వాసుమల్ల సోమయ్య, ఎర్రగుంట నరసింహారావు, ప్రభాకర్, కూరగాయల యూనియన్ నాయకులు కృష్ణవేణి, సత్యనారాయణ, శివ,భవానీ ప్రసాద్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రత పాటించాలి

**డాక్టర్ ప్రియాంక..**




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ప్రతి విద్యార్థి పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం వలన ఎలాంటి వ్యాధులు దరిచేరవని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో బుధవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు హ్యాండ్ వాష్, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం దృశ్య విద్యార్థులు పొడి దుస్తులను ధరించాలని, తద్వారా చర్మ సంబంధిత వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చని తెలిపారు. యుక్త వయసు విద్యార్థులు రక్తహీనత రాకుండా తప్పకుండా హిమోగ్లోమే పరీక్షలు చేయించుకొని ఐరన్ టాబ్లెట్లు క్రమం తప్పకుండా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ చైతన్య, వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, సోనియా, కోటేశ్వరావు, నర్సింగ్ అధికారి మమత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నారి మహిళా ఆరోగ్య సంకల్పం



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా "నారి మహిళా ఆరోగ్య సంకల్పం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లాలోని చుంచుపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, లక్ష్మీదేవిపల్లి మండల పాలకేంద్రంలోని పాఠశాలలు, అలాగే మురికి వాడల్లో ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబా పిలుపు మేరకు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల ప్రకారం మహిళల ఆరోగ్యం, బాలికల రక్షణ దృష్ట్యా ఈ కార్యక్రమంలో ఉచిత శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేపట్టబడిందని తెలిపారు.మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండటం, సర్వైకల్ క్యాన్సర్ నివారణ,రీప్రొడక్టివ్ సమస్యల నివారణ అనే లక్ష్యాలతో ఈ సంకల్పాన్ని మహిళా కాంగ్రెస్ ముందుకు తెచ్చిందని వివరించారు.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు మహిళల ఆరోగ్య పరిరక్షణకు నిరంతర కృషి చేస్తామని, ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు, అలాగే ఐఎన్ టిసి నాయకులు రజాక్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి శేకర్, మాజీ కౌన్సిలర్ కనుకుట్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ జిల్లా, బ్లాక్, టౌన్, మండల స్థాయి అధ్యక్షులు, కార్యదర్శులు, జనరల్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా బండ్ల రజనీ, పాదిలి జ్యోతి, బోడ దివ్య, గుగులోతు కమలమ్మ, పందాల సరిత, బర్ల నాగమణి, బూరుగుపల్లి పద్మశ్రీ, సున్నం లక్ష్మి, మచ్చల పార్వతి, కొల్లు పద్మ, గాలిపల్లి స్వరూప, కూరపాటి సౌజన్య, గుగులోతు ప్రియాంక, బదుగు కృష్ణవేణి, వసంతాల రాజేశ్వరి, వేముల రాజ్యలక్ష్మి, గుర్రం జయసుధ, జయమ్మ, జయ, అరుణ, భవాని, విద్య తదితరులు కూడా పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలు సురక్షిత ప్రాంతంలో ఉండాలి

**వైద్యాధికారి సంఘమిత్ర**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలు వల్ల గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది అందుబాటులో ఉన్నారని వైద్యాధికారి సంఘమిత్ర తెలిపారు. మండల కేంద్రానికి సుమారు 25 కిలోమీటర్లు దూరంలో సరైన రహదారి లేని దట్టమైన అటవీ ప్రాంతంలోని అడవి రామవరం గ్రామానికి చెందిన గర్భిణీలు బుధవారం సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారని ఆమె తెలిపారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు అని, ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు ఐటీ, విద్యా, టెలికాం, రక్షణ, వాణిజ్య సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని ముందంజలో ఉంచారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దోసపాటి రాంబాబు, ఇనుగంటి ప్రసాద్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కారం శివ, నాయకులు వనమా శ్రీను, వేముల సత్యనారాయణ, కొత్తగుండ్ల సీతయ్య, దోసపాటి శంకర్రావు, గొళ్ళ శ్రీనివాస్, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు వితరణ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని మోరపల్లి బంజరు గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రెండు సీలింగ్ ఫ్యా న్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు విద్య అందించడం వలన భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందుకోవడానికి దోహదపడుతుందన్నారు. పేద కుటుం బంలో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు ఆ కుటుంబాలు పేదరికం నుండి బయటపడటమే కాకుండా పలువురికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా చేయూత ట్రస్ట్ ప్రధాన లక్ష్యం నిరుపేద కుటుం బాలను ఆర్థికంగా ఆదుకుంటూ విద్య వైద్య రంగాలను ఎంచుకొని సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పాటించి తనలోని మానవత్వాన్ని చాటుకునే విధం గా పలువురికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, ట్రస్టు గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సోమ ఆదిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరా వు, బిజ్జం వెంకటరామిరెడ్డి, కామిరెడ్డి వెంకట నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరో మణి, ఉపాధ్యాయులు రామారావు, సైదులు, కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు మరమ్మతులు చేయండి

**కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి**

**బీఆర్ఎస్ నాయకుల ఆందోళన**



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** పారిశ్రామిక ప్రాంతమైన సారపాక మసీద్ రోడ్డు గ్యాస్ గోడౌన్ సమీపంలో రహదారి గుంతలమయంగా మారిందని, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుంచి సారపాక వరకు ప్రధాన రహదారి బీటీ రోడ్డు సైతం గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టా లని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సారపాకలో గుంతల రోడ్ల వద్ద నాయకులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ జిల్లా అధ్య క్షులు సానికొమ్ము శంకర్రెడ్డి, బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనులు మాట్లాడుతూ రహదారులన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా మారిందన్నారు. గుంతలు పడిన సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వర్షాలు పడితే చిత్తడిగా మారి నీళ్లు నిలిచి మళ్లీ రోడ్లు పాడవుతున్నాయ న్నారు. శాశ్వత పరిష్కారం చూపే లా ఎమ్మెల్యే స్పందించాలని వారు కోరారు. పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు ప్రాణాపా యంగా మారినా అర్అండ్ బి అధికారులు, పట్టించుకోవటం లేదని వారు అన్నారు. ఇప్పటి కైనా ఎమ్మెల్యే. సంబంధిత శాఖ అధికారులు కళ్లుతెరిచి తక్షణమే గుంతలు పడిన రహదారు లకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసర మైతే నిధులు మంజూరు చేసి కొత్తగా రోడ్లు వే యించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి ఏసోబు, బెజ్జం కి కనకాచారి, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పంగి సురేష్, కర్రి నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, బానోతు శ్రీను, గుల్ మహ్మద్, ఖాదర్, ఈశ్వరరావు, చట్టు ఆంజనేయులు, టిప్పు సుల్తాన్, దాసరి మోహన రావు, బండారు లక్ష్మీనారాయణ, ఆకుల పద్మ, అరుణ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# గొప్ప సంస్కరణవాది రాజీవ్ గాంధీ

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

**పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రధానిగా స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. బుధవారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి నివాళీ వేడుకలు మండలంలోని విద్య నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్స్ రజాక్, పితాంబరం, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి శేఖర్, మాజీ కౌన్సిలర్స్ తలుగు అనిల్, పరమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా సెక్రటరీ గులాం మతిన్, సుజాతనగర్ మండల శ్రీకాంత్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు జానీ, నాగరాజు, పూర్ణ, జిల్లా, మండల, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవస్థానం చైర్మన్ మల్లెల జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్, నాయి బ్రాహ్మణ సేవా సమితి ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు మల్లెల నరసింహారావు జన్మదిన వేడుకలు బుధవారం చంద్రుగొండ మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మల్లెల నరసింహారావు పాల్గొని భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు నాయి బ్రాహ్మణ సంఘం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొలిపాక అప్పారావు, కడియాల నాగేశ్వరావు, కడియాల పుల్లయ్య, కడియాల వెంకన్న, దడిగల శ్రీనివాస్, కొలిపాక శివ, సోమనపల్లి నాగేశ్వరరావు, అద్దంకి పవన్, కొలిపాక రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన పి హెచ్ సి సిబ్బంది





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంటలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సమయంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది కాబట్టి దోమల వ్యాప్తి, వాటి ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వంటి ఎన్నో వ్యాధులు దోమల ద్వారానే వస్తాయని ఈ విషయాన్ని, గ్రామ ప్రజలకు తెలియజేస్తూ అవగాహన నిర్వహించి అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరం లో వైరల్ ఫీవర్స్, సీజనల్ వ్యాధులు పరీక్షలు జరిపి గ్రామస్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ నేపథ్యంలో మొండికుంట పిహెచ్సి సీనియర్ ఏఎన్ఎం లలిత కుమారిమాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంపిఓ, కృష్ణమూర్తి, ఎంఎల్.పి.హెచ్, దేవి, నాగమణి, కృష్ణవేణి, లక్ష్మి, పూర్ణ, ఆశలు పాల్గొన్నారు.

# రెవిన్యూ కాలనీలో పడకేసిన పారిశుద్ధ్యం

**పంచాయతీ ఈవో నిర్లక్ష్య ఫలితం ఆస్పత్రి పాలవుతున్న జనం**

**రెవెన్యూ కాలనీలోని మురుగు నీటిని తొలగించకపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తాం**

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.**





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) :** పట్టణంలో నడిబొడ్డున ఉన్నటువంటి రెవెన్యూ కాలనీలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారని వెంటనే రెవెన్యూ కాలనీలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐఎం 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా కాలనీలోని ఐదవ వీధిలో మూడు నెలల క్రితం పంచాయతీ అధికారులు రోడ్డు మరమ్మతుల కోసం తోలిన గ్రావెల్ మట్టిని చదును చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన ఫలితంగా ఊర్లోని మురుగు నీరు అంత వీధిలోకి చేరడంతో దోమలు పందులు స్వైర్విహారం చేస్తూ స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అక్కడ ప్రజలు సిపిఎం నాయకుల వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోని ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న రెవెన్యూ కాలనీ మురికివాడను తలపిస్తుంది అంటే పట్టణంలోని శివారు ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఓవైపు వర్షాలు వరదలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటమే కాకుండా ఇటువంటి సమస్యలకు వారే కారణమవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మూడు నెలల క్రితం గ్రావెల్ మట్టిని తోలిన పంచాయతీ అధికారులు ఇప్పటివరకు చదువు చేయకపోవడం వల్లనే ఈ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దీనికి పంచాయతీ ఈవో శ్రీనివాసరావు బాధ్యత వహించాలన్నారు. రెండు రోజుల్లో రెవెన్యూ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించి పారిశుద్ధ్యపానులు చేపట్టకపోతే స్థానిక ప్రజలతో పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్ కుమార్, శాఖ కార్యదర్శి పుణ్యవతి, నాయకులు రౌతు గణపతి, గుండ్ల రాణి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్రంశెట్టి పూర్ణిమ, స్థానిక నాయకులు సూరమ్మ, సావిత్రమ్మ, రాజ్యలక్ష్మి, మణమ్మ, సరిత, శ్రీను, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 22న పనుల జాతర - 2025 ప్రారంభం.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ**
**-పనుల జాతర - 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆగస్టు 22న పనుల జాతర- 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను "పనుల జాతర -2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న "పనుల జాతర-2025" నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు.

పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం, కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్స వాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహి స్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకు లను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వృద్ధులకు అండగా ఉన్నాం వారిని ఆదరిద్దాం

**-7 వార్డులో 50 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ**



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7 వార్డులో జరిగినటువంటి సేవా కార్యక్రమములో బెతెస్త ప్రత్యక్షత మినిస్ట్రీస్ పాస్టర్ కె ఎస్ పౌలు అధ్యక్షతన దుప్పట్ల పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రమమునికి వైరా ఎస్సై పుష్పాల రామారావు . వైరా టౌన్ కాంగ్రెస్ నాయకులు, పణితి సైదులు పాల్గొన్నారు. సుమారు 50 మంది వృద్ధులకు రానున్న చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా, ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ప్రజలకు అండగా ఉండి ఆదరించడం ఎంతో శుభపరిణామని వృద్ధుల పట్ల మీరు చూపుతున్న ఆదరణ ప్రేమానురాగం వారికి ఎంతో మనోధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. అనంతరం పణితి సైదులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వంతు వారి చాతనైనంత ఆపదలో ఉన్న వారికి అండగా ఉండి వారికి చేయూతను అందిద్దామని అన్నారు . ఈ కార్యక్రమంలో పోటు మధు. పాస్టర్ ఓ జయరాజు . పాస్టర్ తిమోతి . పాస్టర్ స్టీఫెన్ పాల్ . పాస్టర్ నతనీయులు . పాస్టర్ క్రీస్తు దాసు . కోటేశ్వరరావు . ధారా వెంకన్న . పణితి వెంకటేశ్వర్లు . అనేకమంది పెద్దలు అలాగే పాస్టర్స్ ఇతరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లో పారిశుధ్య పనులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
వీఎం బంజర్ బస్టాండ్ లో పారిశుధ్య పనులు ఆర్టీసి అధికారులు వీఎం బంజర్ బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు పారిశుద్ధ్య పనులను బుధవారం నిర్వహించారు. కొంత కాలంగా తిరువూరు రోడ్డు వైపు ఉన్న డ్రైనేజీ నిండుకుని శుభ్రపరచకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆదేశానుసారం బస్టాండ్ కంట్రోలర్ మెరుగు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జెసిబితో కాల్వను పూడిక తీయించి మట్టిని వ్యర్థాలను తొలగించి ట్రాక్టర్ ద్వారా తరలించారు.

## అంగరంగ వైభవంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
దివంగత మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 81 వ జయంతి కార్యక్రమం కూసుమంచిలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగింది విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి దివంగత నేతకు ఘనంగా నివాళ్ళు అర్పించారు ఈకార్యక్రమంలో కూసు మంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్ జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నిబంధనలో లేకుండా యూరియాను సరఫరా చేయాలి.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పాసుబుక్కు నిబంధనలతో ముడి పెట్టకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులైలో రావాల్సిన యూరియా రాకపోవడం వల్ల ఆగస్టులో అర కొర యూరియా సరఫరా వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటాకు రావలసిన యూరియాను రాకుండా అటుకోవడం సరైనది కాదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతులు తో పాటు కౌలు రైతులకు కూడా వారి పంటలు కాపాడుకునేందుకు తక్షణమే యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సేంద్రియ ఎరువుల వాడకం పేరుతో రాష్ట్రాలకు రావలసిన ఎరువులను విడుదల చేయకుండా తొక్కి పట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడిక మల్ల చిరంజీవి, చిమటా విశ్వనాథం, ఖండే సత్యం, నాగమణి, రామచంద్రుడు పాల్గొన్నారు

## దేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు 'రాజీవ్ గాంధీ'



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
దేశాన్ని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీపీ నాయక్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. రాజీవ్ యువ నేస్తం పేరిట స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన డిబేట్ పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు దేశ ప్రధానిగా స్వర్గీయ రాజీవ్ గాంధీ ఐటీ, విద్యా, టెలికాం, రక్షణ,వాణిజ్య సంస్కరణలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. భారతదేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. ఆయన నేటి తరానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు, శంభు లింగేశ్వర





ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ కృష్ణయ్య, రామాచారి ఆ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు బానోతు జ్వాలా, ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణు, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు, -మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి**
**-వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలి ంచారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు .మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువు లలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేప ట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఏడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సి పల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురై పోగొట్టుకున్న నగదు బాధితులకు రిఫండ్ చేసే వరకు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలి

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సైబర్ మోసాలకు గురై పోగొట్టుకున్న నగదు బాధితులకు రీఫండ్ చేసే వరకు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారుల ఆదేశించారు. సైబర్ నేరాలలో బ్యాంక్ ఖాతాలో స్తంభింపజేసిన నగదు ప్రాసెస్ ప్రకారం తిరిగి భాదితులకు రిఫండ్ చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫిరెన్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సైబర్ మోసాన్ని గుర్తించిన వెంటనే "గోల్డెన్ అవర్" లో సైబర్ మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. నేరాన్ని సైబర్ సెక్యూరిటీ వెంటనే నివేదించడం వల్ల నిందితుడి బ్యాంకు ఖాతాలు మరియు డిజిటల్ వాలెట్లలో కాజేసిన సొమ్ము మొత్తాన్ని స్తంభింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు, తద్వారా బాధితులకు రీఫండ్లను సులభతరం చేస్తుందని అన్నారు. పౌరులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించే సైబర్ నేరాల నేపథ్యంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఎఫ్ఐఆర్‌లు నమోదు మొదలు బాధితులకు రీఫండ్లు చేయడంలో సులభతరం అయిన నేపథ్యంలో సైబర్ నేరలకు గురైన బాధితులు 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా %cybercrime.gov.in% పోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. అదేవిదంగా అపరిచితులు/సంస్థలతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. విభిన్న ఖాతాలకు బలమైన, ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించి, వాటిని తరచుగా మార్చుకోవాలని, దుష్పరిమాణాల నుండి రక్షించుకోవడానికి మీ సాఫ్ట్‌వేర్ మరియు భద్రతా వ్యవస్థలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్ ఫణిందర్, సిసిఆర్బి ఏసీపీ సాంబరాజు, సిఐ స్వామి ఎస్సై విజయకుమార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తి చేయాలి

**- జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పేదవాడి ఇంటికలను నిజం చేయడానికి ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆశాలత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిరిపురం, దెందుకూరు, చిలుకూరు గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలు, జ్వరాల సర్వే, డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మొదలగు వాటి పై సమీక్ష నిర్వహించి పురోగతి సాధించుటకు పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎంపీడీవో బి. వెంకటేశ్వర్లు, ఎంపీవో టీవీఎల్ఎన్ శాస్త్రి, హౌసింగ్ ఏఈ అతహర్ గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొక్క లక్ష్మణరావు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టే 5 ఎరువుల దుకాణాలపై కేసులు

**-యూరియా కోసం రైతులకు షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకాణాలపై కేసులు....**
**-ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
యూరియా అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది ఎరువుల దుకాణదారులు యూరియా కావాలంటే ఇతర ఎరువులు/ పురుగుల మందు డబ్బలు కొనుగోలు చేయాలని రైతులకు షరతులు పెడుతున్నారని, ఆలా షరతులు పెడుతున్న ఐదు ఎరువుల దుకా ణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడులు చేసి కేసులు నమోదు చేశారాని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడంలో భాగంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నేలకొండపల్లి, చింతకాని, రఘునాథపాలెం, సత్తుపల్లి మండలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు.రైతులకు యూరియాతో పాటు ఇతర బయోస్టిమ్యులెంట్ ట్యాగ్ చేసి యూరియాను విక్రయిస్తున్నట్లు గుర్తించారని తెలిపారు. వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ శాఖకు సిఫార్సు చేసినట్లు తెలిపారు.రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని అవసరం లేకున్నా యూరియా తో పాటు ఇతర ఎరువులు, పురుగు మందు డబ్బలు బలవంతంగా అంటగట్టి, వ్యాపార లాభాల కోసం రైతులకు ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు.రైతులు సైతం యూరియా కొనుగోలు సమయంలో దుకాణదారులు ఏమైనా షరతులు పెడితే స్థానిక పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## –ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంజనీరింగ్ యాజమాన్యాలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఈ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 12 ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చై ర్మన్ గుండాల కృష్ణ, మధర్ థెరిస్సా కళాశాల చైర్మన్ చలసాని సాం బశింరావు, శ్రీచైతన్య కళాశాల చైర్మన్ శ్రీదర్, ప్రియదర్శిని కళాశాల నవీన్, నేషనల్ డిగ్రీ కళాశాల భరత్, ధరిపల్లి కళాశాల కిరణ్, బొమ్మా కళాశాల రాజేశ్వరరావు, కె. ఎల్. ఆర్. కు చెందిన మణి, సాయిస్ఫూర్తి నుండి దాసరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ ఖలామ్ నుండి చావా లక్ష్మీనా రాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల ఫీ రీయింబర్స్మెంట్ టోకెన్ అమౌంట్ సుమారు 24 కోట్ల రూపాయలను వెంటనే ఇప్పించాలని వామపక్ష పార్టీల సెక్రటరీలను మరియు ఖమ్మం జిల్లాకు చెందిన 3 మంత్రులను కలవాలని నిర్ణయించారు.ఫీ రీయింబర్స్మెంట్ అనేది కళాశాలలకు సంబందించినది కాదని, ఇది కేవలం విద్యార్థులకు సంబందించిన అంశమని, రీయింబ ర్స్మెంట్ రావటం జాప్యం జరగటం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి లోన వుతున్నారని, దానిని ప్రభుత్వం గ్రహిం చాలని కోరారు.ఫ్రీ రీయింబర్స్మెంట్ వలన పేద, గ్రామీణ ప్రాంతాలను చెందిన విద్యార్థులు ఈ రోజు సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి, కుటుంబాలు ఉన్నత స్థితికి చేరాయని అని తెలిపారు.ఫీ రీయింబర్స్మెంట్ లో అత్యధిక భాగం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా లలవే కావున హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాలను మినహాయించి మిగిలిన 8 జిల్లాలను రూరల్ జిల్లాలుగా భావించి కళాశాలల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయించారు.

# నైపుణ్యత , క్రమ-శిక్షణ ఉంటే విజయం సాధించవచ్చు

## – కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
టీటీడీసీ లో మై భారత్ (ఎన్.వై.కే) ఖమ్మం ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేషన్ యూత్ అసోసియేషన్ వారిచే నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై జరిగిన వర్క్ షాపు విజయవంతమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి హాజరై ప్రసంగించారు . ముందుగా వివేకానందుడు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల తో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు . ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మనకు అవసరమయ్యే ఎన్నో రకాల పథకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని . వాటి గురించి పూర్తిగా తెలుసుకొని భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని వివరించారు . యువతకు అవసరమయ్యే పథకాలను గురించి ఈ వర్క్ షాపు నందు యువతకు అర్థమయ్యేలా వివరించినందుకు నిర్వాహకులను అభినందించారు . లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్.డి.ఎం) రవి ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు . ఈ సందర్భంగా జీవన్ జ్యోతి భీమా యోజన గురించి క్లుప్తంగా వివరించారు . పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నకుల్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం సమయాన్ని వృథా చేసుకోకుండా చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పి వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆర్థిక సహాయం పొందేందుకు ప్రభుత్వంలో చాలా పథకాలు ఉన్నాయన్నారు . నైపుణ్యత ఉంటే విజయం సాధించవచ్చు అన్నారు . అనంతరం వర్క్ షాపు నందు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఆర్సెటి డైరెక్టర్ చంద్ర శేఖర్ , మై భారత్ అకౌంట్స్ ఆఫీసర్ భాను చందర్ , తెలంగాణ గ్రాడ్యు యేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ , ట్రైనర్ శివాజీ , మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పిస్తూ సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, వున్నం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం.... ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.

# జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్ నీ పరామర్శించిన ఐఎన్టియుసి బృందం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సత్తుపల్లి పట్టణ ంలో ఐఎన్టీయూసీ అసి స్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్ ఈపి ఆపరే టర్ , జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , నాగ ప్రకాష్, సీతారామరాజు , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వర రావు నాయకులు కోటి , రత్నకుమార్ , భాను కమల్ , తిరుమల రావు, నరేందర్ , సందీప్ , మురళి , సదానందం , మున్వర్ ఖాన్ , కొప్పుల కుమార్ , సాయి ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**
మండల పరిధిలోని రావి నూతల గ్రామంలో ఎరు వుల దుకాణాలను బుధ వారం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర ఏవో పసునూరు వినయ్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలో స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్ లు, బిల్లు పుస్తకాలు, పాస్ మిషన్లను పరిశీలించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను పంటలకు అవసరం మేరకే రైతులు కొనుగోలు చేసుకోవాలని, యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు విక్రయించాలని అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ, ఎరువుల వ్యాపారి చన్నా సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# హాజరు శాతాన్ని పెంచండి

## – టేకులపల్లి మోడల్ స్కూల్ ని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ ని అదనపు కలెక్టర్ శ్రీజ సంద ర్శించారు. పెనుబల్లి మండలంలోని టేకులపల్లి మోడల్ స్కూల్, కాలే జ్ ని బుధవారం ఆమె తనిఖీ చేపట్టారు. కళాశాల సమస్యలను బాలిక లను అడిగి తెలుసుకున్నారు.

రికార్డులను పరిశీలించారు. పాఠశాల కళాశాల హాజరు శాతం తక్కువగా ఉందని హాజరు శాతం పెంచాలని ఆదేశించారు. నాణ్య మైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.

# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## -రాజీవ్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారతదేశ మాజీ ప్రధాని,కాంగ్రెస్ పార్టీ దివంగత నేత స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మధుసూదన్ రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన లండన్ కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించారని, రాజకీయ రంగప్రవేశం చేసి అమేధి నియోజకవర్గం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎంపిగా గెలిచారని పేర్కొన్నారు. అతి చిన్న వయస్సులో భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రధానిగా పలు విప్లవత్మకమైన సంస్కరణలు చేశారని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత రాజీవ్ కు దక్కుతుందన్నారు.సమాచార సాంకేతిక రంగాలను దేశానికి పరిచయం చేసిన వ్యక్తిగా చరిత్ర పుటల్లో ఆయన పేరు లిఖించబడిందన్నారు. దేశ యువతకు సాంకేతిక రంగంలో అనేక అవకాశాలు కల్పించారని, గొప్ప సంస్కరణల ద్వారా ఈ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించినటువంటి గొప్ప రాజకీయ వేత్తని ఆయన



సేవలను కొనియాడారు.దేశ ప్రజలకు స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎప్పటికి గుర్తుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు,నున్న రంగారావు, రామిశెట్టి రాంబాబు, కొండెం జోగారావు, తాలూరి అచ్చయ్య, పురస్తపురపు శ్రీను, మాచినేని సత్యనారాయణ, చంద్రా వెంకటేశ్వరరావు, మద్దెన్ని శేషగిరిరావు, లాకావత్ రమేష్, జానీ మియా, మంద కిషోర్, రేగళ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -**

మండలపరిధిలో మొండికుంటలోని రాజీవ్ చౌరస్తాలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పెద్దలు తోట నాగయ్య ,కందాల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కమటం నరేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతకు నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడని, దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడానికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు కొండబత్తుల ఉపేందర్,కొప్పుల శ్రీనివాసరెడ్డి,కొల్లు నర్సిరెడ్డి,కొమరం శ్రీను,ముస్కు వీరారెడ్డి,చిట్యాల సత్యనారాయణ,కొల్లు నర్సిరెడ్డి,కృష్ణమాచారి,పాదూరి నర్సింహారెడ్డి, తోట నర్సయ్య, రమణారెడ్డి,రాంప్రసాద్ ,తిప్పారెడ్డి రామిరెడ్డి, కార్యకర్తలు ,అబిమానులు తదిరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ లేని భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దు

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -**

ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరు సంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో , ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 29ఏ ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ తెలిపారు, ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 లోని సెక్షన్ 29ఏ క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించాలని సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

## -వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## -మున్సిపల్ సిబ్బంది సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**

వర్షాకాలంలో వ్యాధులు సోకకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 24 వార్డుల్లో ప్రజలకు ఎలాంటి అంటూ వ్యాధులు సుఖకుండా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయనీ, వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా యధావిధిగా సరఫరా చేయాలని, కావలసిన మోతాదుల్లో మంచినీరు కాలుష్యం కాకుండా క్రిమిసంహారక మందులు వాడాలని అన్నారు. వీధుల్లో రాత్రి వేళ లైట్లు వెలిగేలా, అదేవిధంగా మెయిన్ రోడ్డు పై పశువులను తిరగకుండా చూడాలని, కోతులు, కుక్కలను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ అధ్యక్షత వహించగా మేనేజర్ అంకుష్ షావలి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

## - పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ దంపతులు బుధ వారం నాడు మాజీ ప్రధాన మంత్రి కీ" శే " లు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి మరియు సత్తుపల్లి మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## -జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మధిర నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఆశాలత సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని బోనకల్, గార్లపాడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును ఆమె పరిశీలించారు. ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లోని డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు దశలవారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. బిల్లుల విషయంలో ఏమైనా సమస్యలు తలెత్తితే అధికారుల దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాలు పడుతున్నందున పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆమె ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ను నియంత్రించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, బోనకల్, గార్లపాడు పంచాయతీ కార్యదర్శులు కోలా రాజేశ్వరి, సమత, పంచాయతీ సిబ్బంది మంద నాగరాజు, అంతోటి రమేష్, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు టై బెల్టు గుర్తింపు కార్డులు పంపిణీ....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల పరిధి లోని ముత్యాల గూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బుదవారం గ్రామానికి చెందిన సీగ వృశాలి ,సూరి,స్వాతి కలసి మానవతా దృక్పథంతో టై బెల్టు గుర్తింపు కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి వి రామాచారి ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసచారి, దాత తండ్రి పెద్ది మల్లయ్య పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

**–మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందకు స్థానికులు కృషి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు కోరారు. మండలంలోని మంగాపురంతండాలో చేతన్ ఫౌండేషన్ మరియు నాను నాయక్ లు సంయుక్తంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు మరియు నోట్ బుక్స్ ను అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో బడులలో సౌకర్యాలు కల్పిస్తుందని. కార్పొరేటర్ స్థాయిలో ప్రభుత్వ బడిలో విద్యను అందిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల స్థానికులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు యం.సురేష్,రషీద్,స్థానిక ప్రధానోపాధ్యాయులు ఆనంద్,ఉపాధ్యాయులు వెంగళరావు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**– టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నా నిర్వహించినట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో యుటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడే రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించును ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఏకీకృత రూల్స్ ను రూపొందించి విద్యాశాఖలో ఖాళీ వున్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డు ద్వారా



తక్షణమే వైద్యం అందెలా చర్యలు చేపట్టాలన్నారు. నూతన జిల్లాల్లో విద్యా శాఖలో పోస్టులను మంజూరు చేసి త్వరితగతిన భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, ఉపాధ్యక్షుడు గోపాలరావు, కార్యదర్శి నరసింహ రావు, మండేపూడి నరేష్, నరేంద్ర సింహ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా ఎన్నికైన.ఎం. ఎర్రయ్యను

**–శాలువతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికైన.ఎం.యర్రయ్యను మర్యాదపూర్వకంగా కలిసి బుధవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడవెల్లి.నాగరాజు,సోమనబోయిన.సాయి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**–పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి,పార్టీ శ్రేణులతో కలిసి భారతరత్న, భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రప టానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దార్శనికనేత రాజీవ్ గాంధీ ఆయన దేశ భవిష్యత్తు పై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపే ఎన్నో విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు .ఐటి కమ్యూనికేషన్స్ పరిశోధన ఆర్థిక విద్య పంచాయతీరాజ్ పరిపాలన ఎన్నికల ఇతర అన్ని రంగాల్లోనూ రీజనల్ నేతగా పలు సంస్కరణలు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారనీ, ఆయన వేసిన బీజాలు మహా వృక్షాలుగా మారే ఆ ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నామన్నారు. పిన్న వయస్సులో దేశంలో అత్యున్నతమైన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన రాజీవ్ గాంధీ ఐదేళ్ల పాలనలో దేశ అభివృద్ధికి పునాదులు వేశారని ,మూస పద్ధతుల్లో కాకుండా ఆధునికమైన దృక్పథంతో నిర్ణయాలు తీసుకున్న ఆయన ఆలోచనలు నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తాయనీ, ఆధునిక యుగంలో ప్రపంచంలో పోటీపడేలా 21వ శతాబ్దంలో దేశాన్ని నూతన పదంలో నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతోనే నేడు మనం అగ్రదేశాల వరుసన నిలబడ్డామని అన్నారు. రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ 1984 లోక్ సభ ఎన్నికల్లో సాధించిన 414 స్థానాలు రికార్డు ఇప్పటికీ చిరస్థాయిగానే నిలిచిపోయాయనీ,దేశ ప్రజలు ఎంతో నమ్మకంతో అందించిన భారీ విజయాన్ని ఆయన ప్రజల ఆశయాల కోసమే అంకితం చేశారన్నారు. దేశం ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి కారణం నాడు రాజీవ్ గాంధీ సాంకేతిక రంగానికి పెద్దపేట వేయడమేనని, ఆయన ఐ.టి టెలికాం రంగంలో విప్లమాత్మక నిర్ణయాలు తీసుకుంటూ కంప్యూటర్ల వ్యవస్థకు నాంది పలికారన్నారు. నాడు సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రాజీవ్ గాంధీ 1984లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్తో టెలిఫోన్ రంగంలో ఊహించని మార్పులు వచ్చి ఎస్.టి.డి, పిసిఓ, వ్యవస్థలు దేశాల్లోనే సామాన్య ప్రజలకు అందుబాటులకు వచ్చాయ న్నారు. ఐటీ విద్యారంగంలో సంస్కరణలు యువత ప్రయోజనాలకే లక్ష్యంగా అయితే విద్య రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవా త్మక నిర్ణయాలు తీసుకున్నారని ,61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేం దుకు కనీస వయస్సు 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి,1991 వ పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటకారి కాదని చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపిం చారన్నారు. యువత విషయంలోనే కాకుండా ఎన్నికల వ్యవస్థలో పలు సంస్కారాలు చేపట్టారు 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్టీ ఫిరాయింపులు నిరోధక చట్టాన్ని బలోపేతం చేశారన్నారు. పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి జాతిపిత మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కలను సహకారం చేసి రాజీవ్ గాంధీ దేశంలోనే పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేశారన్నారు. గ్రామస్థాయి నుంచి అధికారిక వికేంద్రీకరణ జరగాలని సంకల్పంతో 1989లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం దేశంలోనే పంచాయతీలకు ఆర్థిక స్వావలంబన చేకూరుస్తూ మూడంచల వ్యవస్థతో విశేష అధికారాలను కట్టబెట్టేందుకు 64వ రాజ్యాంగ సవరణ చేశారన్నారు. దీనికి అనుగుణంగానే పీవీ నరసింహారావు నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 93లో 73వ రాజ్యాంగ సవరణలో పంచాయతీరాజ్ కి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిందన్నారుఆర్థిక సంస్కరణలు ప్రభుత్వ పాలన ప్రజలకు పారదర్శకంగా అందుబాటులో ఉండాలని రాజీవ్గాంధీ కాంక్షించారనీ,విదేశీ పెట్టుబడులు పరిశ్రమలు దేశానికి తరలివచ్చేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టారన్నారు. దేశంలో మానవ వనరులు అభివృద్ధి కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలనే తలంపుతో రాజీవ్ గాంధీ 1985లో మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ఆ బాధ్యతను పీవీ నరసింహారావు కి అప్పగించారనీ, మెరికా సోవియట్ దేశాలతో సత్సంబంధాలు కొనసాగించడమే కాకుండా 1985లో సార్క్ స్థాపనతో కీలక పాత్ర పోషించారనీ పేర్కొన్నారు. కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్న తనకు వైద్యం కోసం రాజకీయాలకు అతీతంగా రాజీవ్ గాంధీ ఆర్థిక సాయం చేశారని బిజెపి సీనియర్ నేత మాజీ ప్రధాని వాజ్పేయి స్వయంగా ప్రకటించారనీ,1 985 ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ద్వారా కాకుండా శాంతి స్వేచ్ఛ సమానత్వం తో మానవాభివృద్ధి సాధించవచ్చని



రాజీవ్ గాంధీ చెప్పిన ప్రసంగానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభించాయి ఇంత మహోన్నత నాయకుడే జయంతి ని నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకోవడం వారిని స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. అనంతరం మయూరి సెంటర్, కాలువ ఒడ్డు లోగల రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, గజ్జి సూర్యనారాయణ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కామా అశోక్,గడ్డం వెంకటయ్య,నూకారపు వేంకటేశ్వరరావు,జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్,బచ్చలికూర నాగరాజు, లింగాల రవికుమార్,వెంకట్రావు, పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్, యాసబోయిన శ్రీశైలం, షేక్ జాని పాషా, రజ్జీ భాయ్,వాసిం,నారాయణ,గడ్డికొప్పుల ఆనందరావు, ప్రసాద్,బండి నాగేశ్వరరావు, జాని,రమణ, ఫరీద్ ఖాద్రి,భూక్యా సురేష్ నాయక్, అల్లే సాయికిరణ్, కోలికపొంగు రమేష్,వీరేష్, జాని, యశ్వంత్, చల్లా ప్రతిభారెడ్డి,ఊరుకొండ చంద్రిక, నీలవేణి, అన్నపూర్ణ,సుగుణ,బలుసు లక్ష్మీ, ఉమాదేవి, బాలిని శ్రీనివాస్, చట్టు మంగ,పత్తికొండ శ్రీనివాస్, కలిమెల శ్రీను, గుడవర్తి సురేష్ , షేక్ యూసఫ్, బత్తుల గీత,దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రబలుతున్న వ్యాధులు పట్టించుకోని అధికారులు నున్నా

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



పంచాయితీ పాలన లేక గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే నిలిచి పోయిందని అధికారుల పర్యవేక్షణ లేక పారిశుధ్యం పనులు నిలిచిపోయాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) మండల జనరల్ బాడీ సమావేశాన్ని చింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా హాజరై మాట్లాడుతూ జిల్లాలో స్పెషలాఫీసర్ల పరిపాలనలో గ్రామపంచాయతీలు చెత్తకుప్పలుగా డ్రైనేజీలు పేరుకుపోయిందని ఇటీవల కాలంలో కురిసినటువంటి అధిక వర్షాలు వలన దోమలు విపరీతంగా పెరిగటం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారనీ డెంగ్యూ, మలేరియలాంటి రోగాలు వ్యాప్తి చెందుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిధులు లేవనీ ఆనెపంతో గ్రామాల్లో వీధిలైట్లు వేయించడం గాని డ్రైనేజీలు శుభ్రపరచడం గాని బ్లీచింగ్ చల్లడం గానీ దోమల నియంత్రణ కొరకు ఫాగింగ్ చేయడంలా%శీ%టి కార్యక్రమాలు చేపట్టడం లేదని మండిపడ్డారు. కొనిజర్ల మండలంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలతో సుమారు ఇప్పటికే ఐదుగురు చనిపోవడం జరిగిందని ఇ విషయం జిల్లా అధికారులకు తెలియటంలేదా గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలను రక్షించాలని కోరారు. గత వారం రోజుల నుండి కురుస్తున్నటువంటి వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయనీ,ప్రధానంగా పెసర,పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయి భూమిలో ఉన్నటువంటి నత్రజని అధిక వర్షాల వల్ల కొట్టుకుపోయి పంటలు వెలవెల బోతున్న నీరు చిచ్చు పద్దాయని పంట నష్టపరిహారం అంచనా వేసి ఎకరాకు 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు యూరియా బస్తాల కోసం సొసైటీల ముందు రోజులు తరబడి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యల పట్ల తక్షణమే అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య బోయినపల్లి శ్రీనివాసరావు మోత్కూరు వెంకటేశ్వరరావు జోనబోయిన అంజయ్య తాళ్లపల్లి విజయ పగిడిపల్లి కాటయ్య భానోత్ హరిచంద్ పుల్లారు వెంకటేశ్వర్లు తేజావత్ సీతారాములు షేక్ అఫ్జల్ ధారగాని రాములు నాగేశ్వరరావు మైబూబ్ అలీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైలు బండ్లను పునరుద్ధరించాలని రైల్వే జీఎం కు ఎంపీ రఘురాంరెడ్డి లేఖ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 20) సింగరేణి(కారేపల్లి) జంక్షన్ మీదుగా భద్రా చలం రోడ్డు నుండి డోర్న కల్ జంక్షన్ మధ్యలో నడిచే రైళ్ళను పునరుద్ధరించాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే జీఎం కు లేఖ రాశారు.సింగరేణి కి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి వచ్చిన ఎంపీ రఘురాంరెడ్డికి రైల్వే సమస్యలను దృష్టికి తీసుకొచ్చారు. కరోనా సమయంలో డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయగా కరోనా తర్వాత కాజీపేట మణుగూరు, డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను ఐదు సంవత్సరాలు పూర్తయినా నేటికి పునరుద్ధరించలేదని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు.ప్రస్తుతం నడుస్తున్న మిగతా రైళ్లకు కూడా రైల్వే శాఖ పోచారం,గాంధీపురం, చీమలపాడు, తడికలపూడి, బేతంపూడి స్టేషన్ల లో హాల్టింగ్ తీసివేసిందని ఆ స్టేషన్లలో రైళ్ల హాల్టింగ్ ఇవ్వాలని సురేందర్ రెడ్డి ఎంపీకి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు డోర్నకల్ జంక్షన్ మధ్యలో ఉన్న అన్ని స్టేషన్లలో అన్ని రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని రైల్వే జీఎంకు లేఖ రాశారు.మాదారం రోడ్డులో కారేపల్లి నుండి ఇల్లందు,గాంధీపురం వద్ద గల గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని,భద్రాచలం రోడ్డు నుండి తిరుపతి కి ప్రతిరోజు ఎక్స్ ప్రెస్ రైలు నడపాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలుస్తానని ఎంపీ తెలిపారని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి తెలిపారు. రైల్వే సమస్యలపై స్పందించిన ఎంపీ, ఇందుర్తి సురేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు మండల ప్రజలు కృతజ్ఞులు తెలిపారు.

# సిద్ధాంతానికి నిబద్ధకు కట్టుబడిన కమ్యూనిస్టు కార్యకర్త పుల్లయ్య

**-ఉసిరికాయలపల్లిలో పోతురాజు పుల్లయ్య సంస్మరణ సభ**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 20)సిద్ధాంత నిబద్ధకు కటుబడిన కార్యకర్తల పోతురాజు పుల్లయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు,మెరుగు సత్యనారాయణ లు అన్నారు.సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. అమరజీవి పోతురాజు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన నేతలు మాట్లాడుతూ.. ఉసిరికాయలపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, భూస్వామ్యుల వ్యతిరేక పోరాటాలకు ఉద్యమగడ్డ ఉందన్నారు. ఉసిరికాయలపల్లి ప్రాంతంలో భూస్వాములను నెదిరించిన పోరాడిన వారిలో పోతురాజు కుటుంబం ముందుందన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మఅతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు.ఆశయ సాధనకు ఈ ప్రాంత కార్యకర్తలు కఅషి చేయాలని కోరారు. పుల్లయ్య తండ్రి కోటయ్య,భార్య దేవి, ఇద్దరు కుమారులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ,మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, బానోత్ బస్సీలాల్, నాయకులు దాసరి మల్లయ్య,తేజావత్ చందర్,దాసరి సైదులు, ఎల్లావుల రాములు, పచ్చిపాల రమేష్, నరసయ్య, మవెంకన్న, శ్రీను,తిరపయ్య,వీరు, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ తదితరులు,పాల్గొన్నారు.

# తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తనిఖీ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఆగష్టు20) సింగరేణి మండల పరిధిలోని గిద్దవారిగూడెంలో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై ఆర్‌డబ్ల్యూఎస్ నరేందర్‌రావు తనిఖీ చేపట్టారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న నీటిలో క్లోరిన్ ప్రమాణాలు సరిగా ఉన్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి ఆయన క్లోరిన్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ఆయన మాట్లాడుతూ తాగునీటిలో క్లోరిన్ స్థాయిలు సరిగ్గా ఉండటం ద్వారా మాత్రమే నీటివల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. ప్రతి గ్రామంలో సిబ్బంది నిరంతరం నీటి నమూనాలను పరీక్షించి ప్రజలకు సురక్షితమైన నీరు అందేలా చూడాలని సూచించారు. ఇంటిలో ఉన్నా నీటి ట్యాంకులను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో విధిగా మంచినీటిని కాచి చల్లార్చినవి తాగాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో రాష్ట్రమంత్రి పొంగులేటి పర్యటన

*-పశు వైద్యశాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన*

*-ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయండి*

*-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు*

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని మంద్రాజు పల్లి కొత్తూరు గ్రామంలో పలువురిని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాలు శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శిస్తారు. బూతుల బండ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు చదువుకునే బాలబాలికలకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిలు పంపిణీ చేస్తారు. నేలకొండపల్లి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ కు శంకుస్థాపన చేస్తారు. భైరవపల్లి గ్రామంలో కొంచెం భిక్షం కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. సాయంత్రం బుద్ధారం ,రాయిగూడెం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.అప్పుల నర్సింహాపురం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ సంఘాల చైర్మన్లు,డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు.

# సింగరేణి మండల ఎంపీడీవోగా పి.శ్రీనివాస్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 20) సింగరేణి మండల ఎంపీడీవోగా పి.శ్రీనివాస్ నియమితులైనారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండల పరిషత్తు కార్యాలయంలో పని చేస్తున్న పి.శ్రీనివాస్ బదిలీపై సింగరేణి ఎంపీడీవోగా వచ్చారు. సింగరేణి ఎంపీడీవో కార్యాలయంలో ప్రస్తుతం ఇంచార్జీ ఎంపీడీవో అయిన ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ నుండి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌కు కార్యాలయం అధికారులు,సిబ్బంది స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాల అమలు,సంక్షేమ కార్యక్రమాలు సమర్థ వంతంగా ప్రజలకు చేరేలా కఅషి చేస్తానన్నారు.సిబ్బంది, ప్రజాప్రతి నిధుల సహకారం,సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు.

# సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి:-ఎస్.ఐ. వెంకటకృష్ణ

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు తల్లాడ ఎస్.ఐ. వెంకటకృష్ణ తెలియజశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రజలను మోసం చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని,వీటిలో భాగంగా ఓటీపీలు పంపిస్తూ పలానా బ్యాంక్ నుంచి చేశామని, పలానా సర్వీస్ నుంచి చేస్తున్నామని మీకు వచ్చిన ఓటీపీ మాకు పంపించండి అంటూ ఓటిపి ని తెలుసుకుని వారి యొక్క బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును ఖాళీ చేస్తున్నారు అని తెలిపారు.అపరిచిత నెంబర్ల నుంచి ఫోన్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా,ఎవరికి ఓటీపీలు చెప్పకూడదని తెలియజేశారు.ఈ ఆన్లైన్ మోసాలకు తోడు ఏ.ఐ టెక్నాలజీ డెవలప్ అయిందని దాని ద్వారా మీ పిల్లల మొకాళ్ళతో గాని మీ పిల్లల వాయిస్ లతో గాని ఫోన్లు చేసి మిమ్మల్ని మభ్యపెట్టి మీ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తారని అలాంటి ఫోన్ కాల్స్ ను గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు.అలాగే ప్రస్తుత కాలంలో యువత బెట్టింగ్ల అంటూ




పెడదారిన వెళ్తున్నారని,ఫోన్లో ద్వారా బెట్టింగ్ యాప్లను డౌన్లోడ్ చేసుకొని లక్షల్లో డబ్బులుతో పాటు కొంతమంది యువకులు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని,ఇలాంటి బెట్టింగ్ యాప్లకు దూరంగా ఉండాలని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటకృష్ణ తోపాటు పోలీసు శాఖ సిబ్బంది, ప్రజలు,స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా జెండా

## - ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందని బడుగు బలహీన వర్గాల వారి పక్షాన ఉండి పోరాటం చేస్తామని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా పేర్కొన్నారు.ఖమ్మం పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ వసీం అక్రమ్ అధ్యక్షుడు జరిగిన ఖమ్మం పట్టణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లింలను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటున్నారని, రాష్ట్ర క్యాబినెట్లో ఇంతవరకు మంత్రి పదవి ఇవ్వలేదని, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా ముస్లింలకు ఒక్క నామినేటెడ్ పోస్ట్ కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు, రాష్ట్రంలో ముస్లిం జనాభా 13 శాతం ఉన్నప్పటికీ రాజకీయంగా తమను ఓటు బ్యాంకు రాజకీయంగానే వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. మైనార్టీ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుకే ఉన్నాయని ఒక్కరికి సాయం చేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు, ముస్లింలపై బిజెపి విషయాన్ని చిమ్ముతుందని, ముస్లిం రిజర్వేషన్లపై గందరగోళాన్ని సృష్టిస్తుందని




ఆయన అన్నారు. ఈ దేశాన్ని ముస్లింలు పరిపాలించారని మా చరిత్రను చెరిపి వేయటం ఎవరి వల్ల కాదని, ముస్లింలు అంటే బిజెపికి భయం అని ఆయన అన్నారు.ఖమ్మం పట్టణంలో పేదలను గుర్తించింది ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహీం, జిల్లా మహిళా నాయకురాలు నజీమా, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ వసీం అక్రమ్, పట్టణ నాయకులు ఐక్రియ, హనీఫ్,, షఫీ, కాసాని బ్రహ్మం, రాజు, జరీనా,నసీమా, పీర్ మహమ్మద్, అన్వర్ పాషా అబ్దుల్ రహీం సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ పిసి ధర్నాను విజయవంతం చేయండి

## : టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**



ప్రభుత్వ ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా కనీస స్పందన లేదని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని వనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలను చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వం తన ఉదాసీనత వైఖరిని అవలంబిస్తుందని తెలిపారు.ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసిన చందంగా మారిందని చెప్పారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి బదులు రికార్డులు,రిపోర్టులకే సమయం వృధా అవుతుందని,దీన్ని సవరించి,విద్యా బోధనకే ఎక్కువ సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23 జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి జిల్లా బాధ్యులు జి.మల్లయ్య,టి.రామకోటి,మండల అధ్యక్షులు యాకయ్య,నాయకులు భద్రు,నరసింహారావు,స్వరూప,శంకర్,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# వెంగలపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల మంత్రి తుమ్మల సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



టిడిపి మాజీ సీనియర్ నాయకులు వెలగపూడి శివరామ ప్రసాద్ మృతి పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం తెలిపారు.పార్టీ లో ఆయన సేవలు, ఆ ప్రాంత ప్రజలకు చేసిన సేవలను మంత్రి తుమ్మల కొనియాడారు.మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన శివరామ ప్రసాద్ కుటుంబ సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.

# గణపతిఉత్సవాలకు అనుపత్తితప్పనిసరి

## :- ఎస్సై పుష్పాల రామారావు

**వైరా సూర్య మేజర్ న్యూస్::**



ఆగస్టు నెల 27న వినాయక చవితి మండపాలు ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశానికి సంబంధించిన స్థలదాత అనుమతి పత్రాలను విద్యుత్ శాఖ అనుమతి పత్రాలను అందించాలన్నారు. ఉత్సవాలను డీజే సౌండ్ అనుమతి లేదని తెలిపారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై పుష్పాల రామారావు హెచ్చరించారు.

# తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ బుధవారం తల్లాడ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన భూభారతి పై రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి,ప్రోగ్రెస్ రిపోర్ట్ ను స్పీడ్ అప్ చేయాలని సిబ్బందికి సూచించారు.స్థానిక రెవిన్యూ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని,కార్యాలయానికి సంబంధించిన సమస్యలపై ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదన పంపించాలని సూచించారు.కార్యాలయంలో పనిచేసే మహిళలకు సౌకర్యాలు కల్పించాలన్నారు.కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి,రెవెన్యూ సిబ్బంది సమస్యలపై తహసీల్దార్ సురేష్ ను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అనంతరం స్థానిక శాసన సభ్యురాలు అయినా మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి మండల పరిధిలోని పినపాక గ్రామంలో పేదల ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూమి అయిన పల్లె ప్రకృతి వన పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ భాస్కర్ తో పాటు సిబ్బంది ఉన్నారు.

# వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి

## - మాజీ ఎంపీ నామ సంతాపం

## -వెలగపూడి సురేందర్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



**మధిర : సూర్య మేజర్ న్యూస్...**
మధిర మండలం, సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు వెలగపూడి సురేందర్ కు నామ ఫోన్ చేసి మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు దేశం పార్టీ లో ఉన్న నాటి నుండి వెలగపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. రాజకీయ జీవితం లో వెలగపూడి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారని కొనియాడారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి..!

## రైతు కమిషన్ కు వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాదులో బి ఆర్ కే భవన్లో కామేపల్లి మండలంలో పోడు భూముల సమస్యలపై రైతు కమిషన్ చైర్మన్ శ్రీ కోదండ రామ్ రెడ్డి గా రైతు కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భూభారత్ చట్టం రూపకర్త భూమి సునీల్ మాజీ ఎమ్మెల్సీ రైతు కమిషన్ డైరెక్టర్ రాములు నాయక్ ను కలిసి మెమోరండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డెరెక్టర్ మాలోత్ బావ సింగ్ కామేపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోల్లు సైదులు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ వేణు మరియు మండల కాంగ్రెస్ నాయకులు దేవుండ్ల రామకృష్ణ గ బత్తుల ఉపేందర్ రావు పాల్గొన్నారు.

## నానో యూరియా ఉపయోగంపై రైతులకు అవగాహన




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన టేకులపల్లిలో నానో యూరియా ఉపయోగంపై పి ఏ సి ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావురైతులకు అవగాహన కల్పించారు. బుధవారం బేతంపూడి ప్రాథమిక సహకార సంఘంలో, యూరియా కోసం, వచ్చిన రైతులకు ,యూరియా నిల్వ లేకపోవడం వల్ల , యూరియా కోసం వచ్చిన, రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నానో యూరియూ గురించి రైతులకు వివరించారు. నానో టెక్నాలజీ అనేది సైన్స్, ఇంజినీరింగ్ కలబోత అన్నారు. పరిమాణము మారదు కాని, ఉపరితల వైశాల్యం పెరుగుతుందన్నారు. ఎక్కువ ఉపరితల వైశాల్యం అంటే ,ఆకు ఉపరితలంపై ఎక్కువ చర్య అని, దీనివల్ల ఎక్కువ పీల్చుకోవడం (శోషణ) జరుగుతుందన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ సాంప్రదాయ ఎరువుల స్థానాన్ని, భర్తీ చేస్తుందని తెలిపారు. దీంతో మెరుగైన పంట ఉత్పాదకత లభిస్తుందన్నారు. నానో యూరియాను రెండుసార్లు పై పాటుగా, పిచికారి చేయాలన్నారు. ఒక ఎకరానికి అర లీటరు సరిపోతుందని, సాంప్రదాయ యూరియాతో పోల్చినా, నానో యూరియా చాలా సమర్ధవంతంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ప్రేమ చారి, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థపై అధికారులు దృష్టి పెట్టాలి





### ఎమ్మెల్యే కోరం కనకయ్య

### పలు శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోనిపలు శాఖ అధికారులతో సమీక్షా సమావేశం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య బుధవారం నిర్వహించారు. అల్పపిడన ప్రభావంతో గత కొన్ని రోజులగా, కురుస్తున్న భారీ వర్షాల వలన, గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థ పై అధికారులు దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. భారీ వర్షాల ప్రభావం వల్ల గ్రామాల్లో ,దెబ్బతిన్న అంతర్గత రోడ్లును ,గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు రోడ్ల మీదకి రావాలని, రైతులు అప్రమత్త%శీ%గా ఉండాలని, విద్యుత్ తీగలను పంట పొలాల్లో చూసుకొని ,జాగ్రత్తగా పనులు చేపట్టాలని,గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని, దోమల బెడద పెరిగే అవకాశం ఉన్నందున, నీళ్లు నిల్వ లేకుండా బ్లీచింగ్,దోమల స్ప్రేయింగ్, శానిటేషన్ చేయించాలని,వాగులు, చెరువులు పొంగి పొర్లుతున్న సందర్భంగా, ప్రజలు అటువైపు వెళ్లకుండా చూడాలని, ప్రజలు వాగులు దాటే సమయంలో సాహసలు చేస్తూ ,ప్రమాదలకు గురికా వద్దన్నారు. విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించాలని, తప్పు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికపుడు గ్రామాల్లో పారిశుద్యం, బ్లీచింగ్ వంటి పనులను తప్పక చేయించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు ఉంటాయి. వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, పలు అంశాలపైన చర్చించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు .లంకపల్లి . వీరభద్రం ,ఎంపీడీఓ మల్లీశ్వరి , పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, మార్కెట్ చైర్మన్ రాంబాబు , ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు, నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈనెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతెన సంజీవరావు పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు కొమరం భీమ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త, సామాజిక న్యాయవాది బేలబాటియా ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతిరావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ )రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్తర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ , కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి , లాలు, సారయ్య, వట్టం కన్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటిఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిశిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య ,రమేష్ మేక సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని డిసిసి కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మహమ్మద్ గౌస్ మొనుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సమిదాన్ బచావో సభ్యులు, టిపిసిసి సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ మోతుకూరి ధర్మారావు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ 40 ఏళ్ల వయసులోనే రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించి ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి తన హాయంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారని పేర్కొన్నారు.టెలి కమ్యూనికేషన్స్, వాణిజ్య,రక్షణ, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని, విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ను తీసుకొచ్చారన్నారు దేశం కోసం ప్రాణాలర్పించిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మహానేత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, గరిపేట మాజీ ఎంపీటీసీ కసానబోయిన భద్రం, కారుకొండ మాజీ సర్పంచ్ బానోత్ ఈశ్వర్ సింగ్, తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్డినేటర్ వీరాపురం రామ్ లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీం పాషా, కొత్తగూడెం పట్టణ ఓబిసిఎల్ అధ్యక్షుడు జయప్రకాష్, యువజన నాయకులు గడ్డం రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, ఎలుక పెల్లి లక్ష్మయ్య, ఆదరి కొమరయ్య, మాదా శ్రీరాములు, మూతి కనకయ్య, బానోత్ రామ్ కిషన్, మహిళా నాయకురాలు శివలక్ష్మి, మద్రి బాలమ్మ, వాంకులో జగదాంబ, ఏఎస్‌జె జిల్లా అధ్యక్షుడు కరీం పాషా, మైనార్టీ నాయకులు మెహబూబ్ ఖాదరి, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తూత నాగమణి దశదిన కర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

### నాగమణి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేత



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)–** దమ్మపేట మండలపరిధిలోని వడ్లగూడెంలో బుధవారం తెలంగాణ ఉద్యమకారిణి తూత నాగమణి దశదిన కర్మలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ కుటుంబానికి అందజేయమని పంపిన రూ.5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కేటీపీఎస్ ఆధునికీకరణకు కేంద్రం ప్రోత్సాహకం అందించాలి

**రెండో యూనిట్ విస్తరణకు.. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్థిక సహకారమివ్వాలి**

**లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**కొత్తగూడెం ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ( కేటీపీఎస్ ) ఆధునికీకరణ, పాత ప్లాంట్ల పునరుద్ధరణకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చొరవ చూపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు.

**దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైంది..**

తెలంగాణ రాష్ట్రంలో 820 మెగావాట్ల విద్యుత్తును అందిస్తున్న.. ఈ కేటీపీఎస్ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతమైందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా.. రెండు 800 మెగావాట్ల యూనిట్లుగా ఆధునికీకరణ చేపట్టాలని అన్నారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న కేటీపీఎస్ కు పుష్కలమైన బొగ్గు నిల్వలు, నీటి సరఫరాకు కిన్నెరసాని రిజర్వాయర్, రైల్వే లైన్ల అనుసంధానం, సబ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా లైన్లు ఉన్నట్లు వివరించారు. పాత థర్మల్ స్టేషన్లకు ఆర్అండ్ఎం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద.. రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో సాంకేతిక సహకారం, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థులను అభినందించిన ఎటిడిఓ చంద్ర మోహన్, హెచ్.ఎం. యస్. చందు**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య,(మేజర్ న్యూస్) –** పాల్వంచ మండల పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థుల వాలీబాల్ జట్టు ఘనవిజయం సాధించింది. యూ15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకంతో పాటు విజేతల ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యన్.చందు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 26, 27న పూణేలో జరిగే జాతీయ స్థాయి సెలెక్షన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబరిచి, ప్రపంచ వాలీబాల్ కప్ పోటీలలో పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, వాలీబాల్ కోచ్ వాసులను అభినందించారు. జాతీయ స్థాయి ట్రయల్స్‌కు 9వ తరగతి విద్యార్థులు వై. రిషి వర్మ, కె. వెంకన్న బాబు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు క్రీడాకారులను అభినందించారు.ఈకార్యక్రమంలో పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ దొడ్డ అంజయ్య, కోచ్ వాసు, సిబ్బంది సపావత్ బాలు, స్వరూప రాణి, బట్టు శంకర్, పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు, భగవాన్ దాస్, కోట్లేశ్వరరావు, రామ్ ధన్, విజయమ్మ, కృష్ణ, సుక్యా, శశిజ్యోత, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యూ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం**




**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్నో ఉద్యమాలను నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభను సెప్టెంబరు 16, 17 తేదీలలో నిర్వహించనున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పేర్కొంది. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఐ.ఎఫ్.టి.యూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి ,తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నదని తెలిపారు.అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 16,17 తేదీలలో జిల్లా కార్యవర్గం నిర్వహించుకోబోతున్నదన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రిని కేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం తిని విద్యార్థులు మరణాలపాలవుతున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైనప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు.నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నాటి నుంచి నేటికీ అన్యాయమే జరుగుతుందన్నారు. ఈ జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలో పాలకులు లేరన్నారు.ఈ మహాసభలో జిల్లా విద్యార్థులు ,అదేవిధంగా జిల్లా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి. విజయ్.డి. అరుణ్. పల్లవి బి. ప్రశాంత్. సందీప్. శశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 27 నుండి జరగబోయే గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలని సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం అయిన స్థానిక పోలీస్ స్టేషన్లో మండల వ్యాప్తంగా ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా మండలంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, మండపాల వద్ద డీజే కు అనుమతి లేదని, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని, పోలీసు వారు పంపిన లింకు ద్వారా ఆన్లైన్లో ఎన్రోల్మెంట్ చేసుకోవాలని, నవరాత్రులు పూర్తయిన తర్వాత నిమజ్జన సమయాన్ని ముందుగా పోలీసులకు తెలియజేయాలని, మండలంలోని పోలీస్ శాఖకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

# సింగరేణి సంస్థ కు కొత్త బొగ్గు గనులు తీసుకురావాలి

**తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలి**

**రూ 40 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి**

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ కు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ భవన్ లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్ ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులను సాధించడంతోనే ముడిపడి ఉన్నదని సమావేశం అభిప్రాయపడింది. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలలోని బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవ చూపాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.ఇన్కమ్ టాక్స్ ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. సింగరేణి సంస్థ 2024– 25 సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, అందులో నుండి 35% వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేసింది. 190/240 మస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది.ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లలో ఖాళీలను పూరించ చాలని డిమాండ్ చేసింది. రూ 40 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసింది. సింగరేణి సంస్థ పరిరక్షణకు సేవ్ సింగరేణి బచావో కాంగ్రెస్ కు హటావో పేరిట సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు బడికల సంపత్ మంగీలాల్ తో పాటు 10 డివిజన్ల ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, వసి కర్ల కిరణ్,మురళి బోరింగ్ శంకర్, ఈశ్వర్, అశోక్, తిరుపతి,తదితరులు హాజరయ్యారు.

**టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రతిపాదించగా నూనె కొమురయ్య కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కాపు కృష్ణ బలపరిచారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా ఈశ్వరన్నను హర్షధ్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కొడెం నాగేశ్వరరావు పార్థివ దేహానికి సిపిఎం నాయకుల నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** సిపిఎం పార్టీ సానుభూతిపరుడు కోడెం నాగేశ్వరరావు మృతికి జూలూరుపాడు సిపిఎం పార్టీ మండలం కమిటీ నాయకులు తీవ్ర సంతాపం తెలిపారు. మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కొడెం నాగేశ్వరరావు అనారోగ్యంతో బుధవారం మరణించారు. సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ ఎర్ర జెండా పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. నాగేశ్వరరావు కుటుంబానికి సిపిఎం పార్టీ మండల కమిటీ పక్షాన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గడిదేసి కానకరత్నం, బానోతు మధు, పద్దం సుగుణ, గలిగే రాములు, కోడెం సరిత, బక్కులు, డివైఎఫ్ఐ కబడ్డీ టీం మాజీ సభ్యులు గలిగె చంటి తదితరులు పాల్గొన్నారు.

## వెలన్ కుమార్ ఆధ్వర్యంలో దొరయ్ స్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

### మొదటి బహుమతి రూ 25వేలు, రెండో బహుమతి రూ 15వేలు





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** రామవరం సాధన గ్రౌండ్ లో నేటి నుండి దొరై స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను కొత్తగూడెం అంబేద్కర్ ఐటిఐ వేలన్ కుమార్ కరస్పాండెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అప్పి (చమన్ బస్తీ) బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రతిరోజు 4,5 మ్యాచ్ లు నిర్వహించబడును, ప్రతి ప్లేయర్ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రాగలరు. ఒక ప్లేయర్ ఒక టీం లో మాత్రమే ఆడాలి. ప్రతి మ్యాచ్కు మాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వబడును. టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ 25వేలు, ట్రోఫీ, రెండో బహుమతిగా రూ 15వేలు, ట్రోఫీ, మూడో బహుమతి ట్రోఫీ ఇవ్వబడును. సకాలంలో టీం లు గ్రౌండ్ కు చేరుకోవాల్సిందిగా కోరుచున్నాను. తుది నిర్ణయం ఎంపైర్ మరియు మేనేజ్మెంట్ వారిదే. ఎవరికైనా సందేహాలు ఉన్నచో నిర్వాహకులు అప్పి 9573331515, నరేష్ 8309664404,8919240311, వారిని సంప్రదించాలని కోరారు.

## గర్భిణి స్త్రీలు సురక్షిత ప్రాంతంలో ఉండాలి

### వైద్యాధికారి సంఘమిత్ర



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలు వల్ల గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది అందుబాటులో ఉన్నారని వైద్యాధికారి సంఘమిత్ర తెలిపారు. మండల కేంద్రానికి సుమారు 25 కిలోమీటర్లు దూరంలో సరైన రహదారి లేని దట్టమైన అటవీ ప్రాంతంలోని అదవి రామవరం గ్రామానికి చెందిన గర్భిణీలు బుధవారం సురక్షిత ప్రాంతానికి చేరుకున్నారని ఆమె తెలిపారు.

## భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు రాజీవ్ గాంధీ

### ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..



**కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు. భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు దేశ సౌర్వభౌమత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవభారత నిర్మాత అని కొనియాడారు. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనాధ్యక్షులు అని, రాజీవ్ గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తొలెం నాగేశ్వరరావు, మోకాళ్ళ పాపారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నేతాజీ , జట్ల సత్యం, మండల నాయకులు ఎర్ర సురేష్ , పూజారి వెంకన్న, పోలేబోయిన సీతారాంబాబు, పూణెం బుచ్చయ్య, గొగ్గలి రవి, వగలబోయిన శ్రీను, గాంధర్ల రామనాథం, ,దుర్గం కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి.. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానే నివాళి అర్పించారు. సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో గణనీయమైన పురోగతిని సాధించాడని అన్నారు. టెలికం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా.రామకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి గుడేటి బాబురావు, పంబి. శివ దేవరకొండ రాజీవ్ గాంధీ, బుర్ర వెంకటనారాయణ, జంగా ప్రసాద్ రెడ్డి, టి. నాగిరెడ్డి, మొగిలి అప్పారావు ,కర్నాటి సుధాకర్ రెడ్డి, దేవరకొండ చిరంజీవి, దేవరకొండ రవి, పసుపులేటి వెంకటనారాయణ, సామినేని హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన ఎటిడిఓ చంద్ర మోహన్, హెచ్.ఎం. యన్. చందు






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య,(మేజర్ న్యూస్) –** పాల్వంచ మండల పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థుల వాలీబాల్ జట్టు ఘనవిజయం సాధించింది. యూ15 ఎస్.జి.ఎఫ్.ఐ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకంతో పాటు విజేతల ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యన్.చందు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 26, 27న పూణేలో జరిగే జాతీయ స్థాయి సెలెక్షన్ ట్రయల్స్లో ప్రతిభ కనబరిచి, ప్రపంచ వాలీబాల్ కప్ పోటీలలో పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడానికి కృషి చేసిన పీడీ సుబ్రహ్మణ్యం, పీఈటీ అంజయ్య, వాలీబాల్ కోచ్ వాసులను అభినందించారు. జాతీయ స్థాయి ట్రయల్స్కు 9వ తరగతి విద్యార్థులు వై. రిషి వర్మ, కె. వెంకన్న బాబు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో పీడీలు బాల సుబ్రహ్మణ్యం, పీఈటీ దొడ్డ అంజయ్య, కోచ్ వాసు, సిబ్బంది సపావత్ బాలు, స్వరూప రాణి, బట్టు శంకర్, పద్మావతమ్మ, ఇంగ్లీష్ బాలు, భగవాన్ దాస్, కోట్లేశ్వరరావు, రామ్ ధన్, విజయమ్మ, కృష్ణ, సుక్యా, శశిజ్ఞత, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.